# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 05 ఏప్రిల్, 2024 | పేజీలు : 5




రాజకీయ ప్రకటనలకు అనుమతులు ఇవ్వాలి

వివరాలు మెయిన్‌లో...



# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

ప్రజాపక్షం / చందంపేట: నల్గొండ జిల్లా చందంపేట మండలం పోలేపల్లి గేటు వద్ద గురువారం నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మరియు నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాను అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశానని మళ్ళీ ఇప్పుడు రఘువీర్‌రెడ్డి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా

తరువాయి 2లో



# ప్రపంచపటంలో ఫణిగిరిని నిలిపిన బౌద్ధ శిల్పాలు



- తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నాగారం మండలం ఫణిగిరిలో బౌద్ధ క్షేత్రం కొండపై జరుగుతున్నతవ్వకాలలో వెలువడిన సీసపు నాణేలు
- ప్రజలు పూర్తి స్థాయిలో సహకారం అందించాలి
- రాష్ట్ర పురావస్తుశాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామఅయ్యర్

మెయిన్‌లో...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లా, ఉజ్జిని



ప్రజాపక్షం / సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్‌లో గల ఫంక్షన్ హాల్‌లో మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వీరమల్ల ఆంజనేయులు గౌడ్ శాంతమ్మల కూతురు ప్రతిభ, మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన వరుడు రవితేజ గౌడ్ వివాహానికి హాజరై సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, సిపిఐ మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, నల్గొండ సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజరామచంద్రం, మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన గోదా

ఆత్మకూర్(ఎం): మండలంలోని కూరెళ్ళ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఎరుకల మల్లయ్య మనవడు ఎరుకల సతీష్ విహార వేడుకలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పాల్గొని వదుపరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల సహాయ కార్యదర్శి మారుపాక వెంకటేశం పాల్గొన్నారు.





# భక్తి, శ్రద్ధలతో రంజాన్ జరుపుకోవాలి

ప్రజాపక్షం / దేవరకొండ: పవిత్ర రంజాన్ భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని డిండి చౌరస్తా వద్ద ఉన్నటువంటి ఈద్గా మక్కా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వారు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నల్లగొండ ఎన్నికల పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షుడికి సన్మానం



**ప్రజాపక్షం / నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డిని ఆయన నివాసంలో టిపిసిసి మండల అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నూతనంగా ఎన్నికైన సోషల్ మీడియా విలేజ్ కో ఆర్డినేటర్లు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కత్తి రవీందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్క విలేజ్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టీపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగు నీటి సమస్య లేకుండా చూడాలి



**ప్రజాపక్షం / డిండి :** గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తమై ఎక్కడైతే సమస్య ఉందో ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపి నీటి కొరత తీర్చాలని డిండి ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు అన్నారు.గురువారం డిండి మండల సర్వసభ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎండా కాలం కావడంతో రోజు రోజుకు మండుతున్న ఎండల తీవ్రతకు మంచి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని ప్రజలకు నీటి కొరత లేకుండా అధికారులు అప్రమత్తమై పరిష్కారం చూపాలని కోరారు.సమావేశంలో ఎంపీడిఓ డ్యానియల్, ఎంపీటీసీలు రాధిక, వెంకటయ్య, పుల్లమ్మ, సర్వ, కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/డిండి :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిఎస్05 ఎఫ్ఏ0269 నంబర్ గల ట్రాక్టర్ ను మండలంలోని చెరుకుపల్లి స్టేజ్ వద్ద గురువారం ఉదయం పట్టుకొని డ్రైవర్ పందుల కొండల్ దేవరకొండ మండలం తాటికోల్ కు చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు. ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# మారుతున్న కాలంతో పోటీపడితేనే విజయాలు సొంతం

**ప్రజాపక్షం / నేరేడుచర్ల:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో కాలానికి అనుగుణంగా పరిగెడితేనే విజయాలు సాధించగలమని మండల విద్యాధికారి పి.చత్రునాయక్ అన్నారు.గురువారం పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యులిప్స్ అనే అంతర్జాతీయ విద్యారంగ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ ఎడ్యుకేషన్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డితో కలసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యావిధానం రకరకాల మార్పులకు లోనవుతూ నేడు కంప్యూటర్ ఆధారిత బోధనాస్థాయికి చేరుకున్నదని,ఆ పరిజ్ఞానంతోనే నేడు చంద్రయాన్ లాంటి ఉపగ్రహాలని పంపే స్థాయికి భారతదేశం చేరుకున్నదన్నారు.విద్యార్థులు పాఠశాల యజమాన్యం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ఉపయోగించుకుని వివిధ రంగాలలో ఉన్నతస్థాయి చేరాలని కోరారు.పాఠశాల సీతారాంరెడ్డి మాట్లాడుతూ యులిప్స్ విద్యారంగ సంస్థ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 30 పాఠశాలలతో టైఅప్వగా తమది ఆరవ పాఠశాల అని 1997లో పట్టణంలో మొట్టమొదటి సారిగా శ్రీసాయి రామ్‌టెక్ కంప్యూటర్ అకాడమి నెలకొల్పి విద్యా,ఉద్యోగ, వ్యాపార, గృహణిలకు కంప్యూటర్ అందించామన్నారు.మారుతున్న కాలానికి అను గుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు తగిన తోడ్పాటును అందిస్తున్నామన్నారు. కంప్యూటర్ బేస్డ్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్‌ను విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ప్రస్తుతం కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని,స్పేస్ సైన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెజిలెన్స్, రోబోటిఎక్స్, కంప్యూటర్ సైన్స్ లాంటి వివిధ రకాల 17 లక్ష్యాలను విద్యార్థిని,విద్యార్థులు ఉపయోగించు కుని ఆయా రంగాలలో ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా గుణ సంపన్నుడు సంతోష్‌రెడ్డి



**ప్రజాపక్షం / వేములపల్లి:** రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, వసంత రైస్ ఇండస్ట్రీ యజమాని గంట సంతోష రెడ్డి సేవా గుణ సంపన్నుడు అని ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షుడు నారబత్తుల అనంత చారి కొనియాడారు. గురువారం వసంత రైస్ ఇండస్ట్రీ యజమాని సంతోష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన చేసిన సేవలకు గాను ఆయన చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనంత చారి మాట్లాడుతూ వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామపంచాయతీ కి మూడు లక్షల 50 వేల రూపాయల విలువ గల సీసీ కెమెరాలను, మిరియం అనాథ ఆశ్రమంలోని విద్యార్థుల కోసం 35 వేల రూపాయలతో బోరు వేయించి అదే గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాయా స్థితిలో ఉన్న ఓ వ్యక్తి కి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని అన్నారు. పైసలు ఎవరి దగ్గరైనా ఉంటాయి సహాయం చేసే గుణం కొద్దిమందికే ఉంటుందని అలాంటి సేవాగుణ సంపన్నుడు చిరకాలం ఆయురారోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఇలాంటి సేవలు ఇంకెన్నో చేసి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించికావాలని శెట్టిపాలెం గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ నేతకు మాతృ వియోగం

### జడ మట్టయ్య కుటుంబ సభ్యులకు భాస్కర్ రావు పరామర్శ



**ప్రజాపక్షం / వేములపల్లి:** మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత జడ మట్టయ్య తల్లి జడ లింగమ్మ (69) గురువారం మృతి చెందారు. గత కొద్దిరోజులగా తెలంగాణ రాష్ట్రంలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఎండ తీవ్రత కారణంగా అస్వస్థతకు గురై జడ లింగమ్మ చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వేములపల్లి గ్రామానికి చేరుకుని. జడ లింగమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కట్ట మల్లేష్ గౌడ్, నాగవెల్లి శంకర్ పందిరి ప్రతాప్, కాత్రగడ్డ రాజగోపాల్ రావు, నాగవెల్లి యాదగిరి, అమరారపు తిరుమలేశ్ , పుట్టల సందీప్,తదితరులున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం...

(మొదటి పేజీ తరువాయి)

భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చందంపేట మండలంలో ఐదు ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని ముఖ్యంగా ఎస్ఎల్‌బిసి రెండు సంవత్సరాలలో పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగు తాగు నీరు అందిస్తామని అన్నారు. అనంతరం ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో గత ప్రభుత్వంలో రైతులు వేల ఎకరాల భూములు కొల్పోయారని వీటన్నింటికి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని, కాంగ్రెస్ హాయాంలో ప్రతి పేదకు మేలు జరుగుతుందని, ప్రతి ఇంటికి పథకాలు అందుతాయని అన్నారు. నియోజకవర్గంలో చందంపేట మండలం నుండి అత్యధిక మెజార్టీ రావాలని అన్నారు.

ఎంఎల్ఏ బాలునాయక్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో 30 వేల మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా నియోజకవర్గంలో లక్ష మెజార్టీ రావాలని ఆయన అన్నారు.

10 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ మాత్రమే బాగుపడిందని రాష్ట్రంలో ఏ ఒక్క పేదకు న్యాయం జరగలేదని అన్నారు. చందంపేట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రతి గ్రామానికి సాగు, త్రాగు నీరు అందిస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మునిగిపోయిన పడవ అని కాంగ్రెస్ పార్టీని గెలిపించే దిశగా ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని అన్నారు. ఈసమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, ఎంపిపిలు పార్వతి, బిక్కునాయక్, జెడ్పిటిసిలు బుజ్జి, జాన్‌యాదవ్, మునిసిపాలిటి చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సిరాజ్‌ఖాన్, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, హరికృష్ణ,, బద్యనాయక్, సాధిక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం



**ప్రజాపక్షం / నడిగూడెం:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలిచి రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూత్కురి వెంకటరెడ్డి అన్నారు. గురవారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ జనజాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు. గత ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. దేశాన్ని అప్పులపాలు చేసి, కుబేరులకు దేశాన్ని అమ్మి,దేశభక్తి ముసుగులో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని తరిమికొట్టి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ రామారావు, మండల ఉపాధ్యక్షుడు దున్న శ్రీను, కార్యదర్శి వేపూరి సుధీర్, ఎంపిటిసి శ్రీను,నళినిరెడ్డి,నర్సిరెడ్డి,గురునాథం, విజయవర్ధన్‌రెడ్డి, వినయ్‌వర్ధన్‌రెడ్డి, అబ్బిరెడ్డి నాగిరెడ్డి, దేవబత్తిని రమేష్, కాసాని వెంకన్న, పల్లపు శ్రీను,అంజి పాల్గొన్నారు.

## జన జాతర సభకు భారీగా తరలి రావాలి

### తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** హైద్రాబాద్ లోని తుక్కగూడలో ఈనెల 6న జరిగే జన జాతర సభకు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన అనంతరం పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకోని నిర్వహించే సభకు తుంగతుర్తి నియోజవర్గం నుండి వేలాదిగా తరలి వచ్చి సత్తా చాటాలని కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస, బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోనే ఆరు హామీలను అమలు చేసిన ఘతన కాంగ్రెస్ పార్టీ, సిఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వడ్లు తెచ్చి మద్దతు ధర పొందండి

### యాదాద్రి భువనగిరి అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్

**ప్రజాపక్షం/మోటకొండూర్:** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాన్యమైన వడ్లు తెచ్చి మద్దతు ధరను పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు డిఆర్‌డిఓ శ్రీనివాస్ తెలిపారు. ఆయన గురువారం మోటకొండూరు మండలంలోని మేడికుంటపల్లి, దిలావర్పుర్, ఇక్కుర్తి, చామపుర్, కొండాపూర్, ఖదిరేనిగుడెం, కటేపల్లి గ్రామాలలో ఐకేపీ వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ శాంతిలాల్, ఎంపిడిఓ ఇందిరలతో కలిసి ప్రారంబించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టి, పట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రైతులు ప్రైవేట్ వారికి, దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యంను అమ్మి మద్దతు ధర పొందగలరని తెలుపారు.

# ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తాం



**ప్రజాపక్షం / మోత్కూర్:** వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని గురువారం నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ అధ్యక్షుడు ముప్పా వెంకట్‌రెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ వెంకటేశ్వర కాలనీలో స్థానికులైన ఎగమాటి రామ్ రెడ్డి అరుణ దంపతులు స్వచ్ఛందంగా శ్రీ పద్మావతి, గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారు. గురువారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ నిర్మాణ దాత శాశ్వత ధర్మకర్త ఎగమాటి రామ్ రెడ్డి సమక్షంలో నూతన కమిటీ, పదవి ప్రమాణ స్వీకారం చేసింది. గౌరవ అధ్యక్షునిగా సోలిపురం చంద్రారెడ్డి, అధ్యక్షులుగా ముప్పా వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఆమనగంటి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా కొప్పుల కరుణాకర్ రెడ్డి, గుండా మల్లేశం, సహాయ కార్యదర్శిగా మెట్టు మంగేష్, కార్యవర్గ సభ్యులుగా మొగుళ్ళపల్లి సోమయ్య, సోలిపురం శైలజ, మర్రి జయశ్రీ, ముప్పతిరుమలరెడ్డి ,గుండా బాలాజీ, బుడ్డి వెంకటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు వారిని ఘనంగా సన్మానించి వెంకటేశ్వర స్వామి జ్ఞాపకలను అందజేశారు. ఆలయ శంకుస్థాపన నుంచి ఇప్పటివరకు పనిచేసిన, తొలి కమిటీ పదవి విరమణ చేసింది. పదవీ విరమణ చేసిన వీరికని ఘనంగా సన్మానం చేసి, వెంకటేశ్వర స్వామి జ్ఞాపకలను అందజేశారు. ఈ సందర్భంగా సోలిపురం చంద్రారెడ్డి మాట్లాడుతూ అనేక వ్యాయాప్రయాసల కోర్చి ఆలయ అభివృద్ధి కోసం పని చేశామని, నిత్య పూజలు, పర్వదినాల సందర్భంగా ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు, వార్షికోత్సవం ఇలా అనేక కార్యక్రమాలను ఎంతో పక్కాగా నిర్వహించమని తెలిపారు. ఇప్పటి వరకు సహకరించిన సభ్యులందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు . ఇక ముందు కూడా ఆలయ అభివృద్ధి కోసం, పాటుపడతామని పేర్కొన్నారు. అనంతరం రూ లక్ష రూపాయలు విరాళంగా అందజేసిన ట్రస్ట్ సభ్యలను ఘనంగా సన్మానించి వెంకటేశ్వర స్వామి జ్ఞాపకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సోమిరెడ్డి, బద్దం రామ నర్సింహారెడ్డి, పైళ్ళ నర్సిరెడ్డి, బుస్స శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, గనగాని నరసింహ, ఉల్సాని వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, అర్చకులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాయగిరిలో మాడేలయ్య స్వామి, ఈదమ్మ తల్లి పండుగ

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పరిధిలోని రాయగిరి లో శ్రీశ్రీశ్రీ మాడేలయ్య స్వామి, ఈదమ్మ తల్లి పండుగలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవి కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవస్తి రాజేంద్రప్రసాద్, బొజ్జల్లేష్, పల్లెర్ల యాదగిరి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం / ఆత్మకూర్ (ఎం):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నిరంజన్ వలి కోరారు. గురువారం మండలములోని మోరిపిరాల, సర్వేపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఫకీరయ్య, సీసీలు వెంకటేశ్వర్లు, భాస్కర్, ఏఈఓ మనీషా, పంచాయతీ కార్యదర్శులు శేఖర్, దామోదర్ రెడ్డి, వివో అధ్యక్షులు ముద్దసాని జయమ్మ, ఏశబోయిన లక్ష్మి , వివోఏలు మౌనిక, లావణ్య రైతులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు సన్నాహక సమావేశం విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం / అడ్డగూడూరు:** మండల పరిధిలోని గల ఫణిగిరి గ్రామంలోని ఆనంద్ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయు భువనగిరి పార్లమెంటు పరిధిలోని తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంకు మండలంలోని వివిధ గ్రామాల పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వార్డు, గ్రామ, మండల పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, పార్టీ శ్రేయోభిలాషులు, అభిమానులు, యువకులు, మహిళలు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి గురువారం ఓప్రకటనతో కోరారు.

## 5న జిల్లా కిసాన్ మోర్చా సత్యాగ్రహ దీక్ష



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** ఈ నెల 5న భువనగిరి జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా కిసాన్ మోర్చా సెక్రెటరీ వల్దాస్ రాజ్ కాలభైరవ తెలిపారు. భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల అధ్యక్షుడు చిర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం భాజపా మండల కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వల్దాస్ రాజ్ కాలభైరవ మాట్లాడుతూ ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా కింద రూ.15000, రైతు కూలీలకు రూ.12000, కౌలు రైతులకు రూ.15000, ఎంఎస్పి కింద రైతులకు 500 బోనస్ ఇస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. హామీలను అమలు చేయకుండా రైతులను, ప్రజలను మోసం చేస్తుందన్నారు. మాయమాటలతో రైతులను ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ దీక్షకి పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా సోషల్ మీడియా కుషాఅంగాల ప్రభాకర్, భాస్కర్, శెట్టి వంశీ, కాటన్ కిషోర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి రామానందతీర్థలో నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు

**ప్రజాపక్షం / భూదాన్ పోచంపల్లి:** నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణకు స్వామి రామానంద తీర్థ నైపుణ్య యూనివర్సిటీలో దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. పట్టణ శివారు జలాల్‌పురంలోని ఈ యూనివర్సిటీ తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వం ద్వారా నిర్వహింపబడే దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ఉపాధి అధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలలో యస్.సి, యస్.టి, మైనారిటీ విధ్యార్థిని, విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. స్వల్పకాలిక 3, 4, 5 నెలల వ్యవధితో బీకాం అర్హతతో ఎకౌంట్స్ అసిస్టెంట్ ట్యాలీ,ఇంటర్ తో బేసిక్ కంప్యుటర్స్, డాట ఎంట్రీ ఆపరేటర్ కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్, పదవ తరగతితో ఆటోమొబైల్, వీలర్ సర్వీసింగ్, సెల్ఫోన్ , ఎలక్ట్రానిక్ వస్తువుల రిపైర్, ఎలక్ట్రిషియన్ డొమెస్టిక్, సోలార్ సిస్టమ్ ఇన్సులేషన్ సర్వీస్ లలో శిక్షణకు దరఖాస్తులను కోరుతున్నారు. ఐటిఐ చేసిన వారికి ప్రాధాన్యం.

వయస్సు 18–35 సంవత్సరముల మధ్య ఉండాలి. ఆసక్తి గలవారు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో ఏప్రిల్ 15న సోమవారం ఉదయం 10 గంటలకు సంస్థలో హాజరు కా వాలని సంస్థ డైరెక్టర్ పిఎస్ఎస్ఆర్ లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత వెబ్సైట్‌ను గానీ లేదా 91339 08000, 91339 08111, 91339 08222, 99484 66111 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చు.

## నూతన వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన యెల్లంల సంజీవరెడ్డి



**ప్రజాపక్షం / మోటకొండూర్:** మోటకొండూరు మండలంలోని వర్టూర్‌లో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి తన సొంత నిధులతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో వర్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోర శ్రీనివాస్ రెడ్డి, చందేపల్లి ఎంపీటీసీ నెమ్మని స్వప్న సుబ్రహ్మణ్యం, మోటకొండూరు మండల మాజీ ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్, ఆడెపు యాదయ్య, గుమ్మడి మోహన్ రెడ్డి, సింగి రెడ్డీ పద్మ రెడ్డి, గువ్వ పరుశరాములు, ఏపల్ల శివ రెడ్డి, ఐతగాని మురళి, అయితగాని నర్సయ్య, బింగి పరుశరాములు, గువ్వ మురళి, గువ్వ మహేష్, కుక్కల సిద్దులు, కట్టెలవిజయ్, చంద్రమౌళి బొట్ల విట్టల్, ఆడెపు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌ను పరామర్శించిన ఎంపి అభ్యర్థి కామ మల్లేష్

**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** భువనగిరి పార్లమెంట్ పరిధిలోని భువనగిరి నియోజకవర్గం నందనం గ్రామ మాజీ సర్పంచ్ కడమంచి ప్రభాకర్ తల్లి కడమంచి జాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం విషయం తెలుసుకున్న భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డిలు ప్రభాకర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుబ్బురు బీరుమల్లయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల టౌన్ అధ్యక్షులు జనగాం పాండు, ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నారి మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు పుట్ట వీరేష్ యాదవ్, రక్కల శ్రీనివాస్, నాగేలి రమేష్ గౌడ్, శ్రీనివాస్, బాతుక్క అశోక్ యాదవ్, సుభాష్, శరత్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మందుల వెంకటయ్యకు...

**ప్రజాపక్షం / భువనగిరి:** భువనగిరి నియోజకవర్గం, మున్సిపల్ పరిదిలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల వెంకటయ్య ఆనారోగ్యంతో బాదపడుతున్న విషయాన్ని తెలుసుకొని భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డిలు వెంకటయ్య ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుబ్బురు బీరుమల్లయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల టౌన్ అధ్యక్షులు జనగాం పాండు, ఏవి కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మెన్ పెంట నర్సింహ్మా, ఇట్టబోయిన గోపాల్ ముదిరాజ్, నారి మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, బాతుక్క అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

### తహసీల్దార్ మామిడి కృష్ణయ్య

**ప్రజాపక్షం / సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తహసిల్దార్ మామిడి కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యము అమ్మి ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పొందాలని సూచించారు.

ఎవరైనా దళారులు రైతులను మోసం చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ జుబేర్ , ఆఫీసు సిబ్బంది సెక్రటరీ బొడ్డు పెళ్లి శేఖర్, చిలువేరు శంకర్, యాదయ్య, వెంకటేష్, రవి రైతులు పాల్గొన్నారు.

## భగ్గుమంటున్న సూర్యుడు

**ప్రజాపక్షం / రామన్నపేట:** దంచి కొడుతున్న ఎండలకు ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు ఉండడంతో 10 గంటలు దాటితే బయలకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. మధ్యాహ్నం సమయంలో జన సంచారం తక్కువైంది. నిత్యావసర పనులు సైతం వాయిదా వేసుకుంటున్నారు.

ఎండ తాపానికి కూల్‌డ్రింక్స్, శీతల పానియాల షాపులు, జ్యూస్ సెంటర్లు ఊపందుకున్నాయి. వృద్ధులు, రోగులు మధ్యాహ్న సమయంలో బయలకు వెళ్లకూడదని, ఎండ వేడమికి శరీరం నుంచి కోల్పోయిన నీటిని భర్తీ చేయడం కోసం అధికంగా మంచినీరు సేవించాలని, అత్యవసర ప్రయనాలను సాయంత్రం 4గంటల తరువాత సాగించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ, ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం / మోటకొండూర్:** మోటకొండూరు మండలంలోని అమ్మనబోలులో ఇటీవల బండి రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను శ్రీ లక్ష్మీ నరసింహ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో పరామర్శించి రూ.14 వేల 2 వందల ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పోలేపల్లి స్వామి, యూనియన్ సభ్యులు మరియాల నరేష్, పోలేపల్లి విశ్వనాథ్, క్యాసగళ్ళ స్వామి, బబ్బురి మధు, బాణాపురం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం / చౌటుప్పల్:** ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి కోరారు. చౌటుప్పల్ సింగిల్ ఆధ్వర్యంలో ఎస్.లింగోటం గ్రామంలో, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2203, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2183లను ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తెచ్చే రైతులు తేమ, రాళ్ళు, మట్టి పెడ్డలు లేకుండా జాగ్రత్తలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ ఎస్.హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, మార్కెట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం / ఆలేరు :** ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన గ్యార లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు యువ అంబేద్కర్ యూత్ తరపున రూ.5000 ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్యార నరేష్, రాజు, సంపత్, సాంసంన్ స్వామి, శ్రీనివాస్, నాని, నరసింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఒఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**ప్రజాపక్షం / భువనగిరి:** తీవ్రమైన ఎండలు ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలను పాటించాలని ఎంహెచ్ ఎల్పి అన్నారు. రాజాపేట మండలం రఘునాథపురంలో ఉపాధి హామీ కూలీలకు పని చేసే ప్రాంతంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేసారు. ఏఎన్ఎం కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ పరమేష్ ఉపాధి కూలీలు ఉన్నారు.

## ప్రజల కోసం ప్రశ్నించే గొంతును గెలిపించండి



**ప్రజాపక్షం / మోత్కూరు:** ప్రజల కోసం ప్రశ్నించే గొంతు సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ ను భువనగిరి పార్లమెంట్ నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించి, పార్లమెంటుకు పంపాలని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రజలను కోరారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం కొంపల్లి గంగయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, దడిపల్లి సైదులు, కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం / మోటకొండూర్:** మోటకొండూరు మండలంలోని చందేపల్లిలో ఇటీవల అనారోగ్యంతో గంగరాజు సోమయ్య మరణించడంతో వారి కుటుంబ సభ్యులను మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చందేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగరాజు సాగర్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నెమ్మని సుబ్రహ్మణ్యం, మండల మాజీ ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్, గంగరాజు మహేష్, గంగరాజు రాములు, గంగరాజు మల్లేష్, సిద్ధులు, నాగరాజు, కార్తీక్, శివకుమార్, ప్రకాష్ పాల్గొన్నారు.

## 6న ఉగాది పురస్కారాల ప్రదానం

**ప్రజాపక్షం / మోత్కూర్:** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఈనెల 6న వివిధ రంగాలకు చెందిన, 18 మందికి ఉగాది పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు మోత్కూరి విజయలక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మోత్కూరి బ్రహ్మ ఆచార్య గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. కీశే మోత్కూరు విజయ లక్ష్మి స్మృతిలో ఇక నుండి ప్రతీ ఉగాదికి ఈ పురస్కారాలు అందజేయనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ మోత్కూరి బ్రహ్మ ఆచార్య విలేకరులకు తెలిపారు. నిస్వార్థంగా సమాజ సేవ చేస్తున్న వారిని ఎంపిక చేసి, ప్రముఖుల చేతుల మీదుగా ఈ ఉగాది పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 6న స్థానిక రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాజిక సేవా నేస్తం ఉగాది పురస్కారాలు సూరోజు భాస్కరా చారి, మొగుళ్ళ పల్లి సోమయ్య, పోచం నారాయణ, కోక బిక్షం, అండెం దయాకర్ రెడ్డి. 'రైతు నేస్తం' ఉగాది పురస్కారాలు మన్నే రాములు, బిల్లకంటి గోవర్ధన్ రెడ్డి, అన్నెపు నర్సింహ. 'క్రీడా నేస్తం' ఉగాది పురస్కారం అన్నెపు వెంకట్ మాస్టర్. 'కవి నేస్తం' ఉగాది పురస్కారం గుమిడిల్లి వెంకన్న. 'రక్తదాన నేస్తం' ఉగాది పురస్కారం జే.సుబ్రహ్మణ్య శర్మ. 'పోలీస్ నేస్తం' ఉగాది పురస్కారం సిరసు సురేశ్ కానిస్టేబుల్, 'ఆధ్యాత్మిక నేస్తం' ఉగాది పురస్కారం కాంబోజు మహేందర్, గుండ గోని రామచంద్రు గౌడ్. 'ప్రజా ఆరోగ్య నేస్తం' ఉగాది పురస్కారం కూరెళ్ల అలివేలు మంగమ్మ, జిట్టా సైదమ్మ. 'పారిశుధ్య నేస్తం' ఉగాది పురస్కారం నల్ల స్వప్న లకు ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

'మోత్కూరు నేస్తం సేవే సమస్తం ' గా పని చేస్తున్న ప్రతిభా వంతులకు ప్రతీ సంవత్సరం గౌరవించుకుంటామని తెలిపారు. వీరి వెంట ట్రస్ట్ సభ్యులు కోమటి మత్స్య గిరి, అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, చేతరాసి వెంకన్న, పట్టూరి అంజయ్య, మర్రి ఆనందం, మోత్కూరి రమేష్, మోత్కూరి సురేశ్, మోత్కూరి జయప్రసాద్, పల్లేర్ల ఉదయ్, గంజి రాములు ఉన్నారు.

## బూత్ కమిటీలను ప్రతిష్టపరచండి



**ప్రజాపక్షం / మోత్కూరు:** మున్సిపాలిటీలోని బూత్ లను ప్రతిష్టపరిచి, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూరనరసయ్య గౌడ్ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి కోరారు. గురువారం మోత్కూరులో బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య అధ్యక్షతన జరిగిన బూత అధ్యక్షుల సమావేశంలో ఆయనపాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి బూత్ కు 350 ఓట్లు వచ్చేటట్టుగా పార్టీ ప్రాణాలికలు రూపొందించిందని దానిని బూత్ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు( కోఆర్డినేటర్స్) సమన్వయంతో ప్రతి బూతులో ప్రతి ఒక్కరిని కలిసి మోడీ గారి పథకాలు తెలియపరచాలని తెలిపారు. ఈనెల 6న పార్టీ ఆవిర్భావం దినోత్సవం ఘనంగా నిర్వహించి టిఫిన్ బైటక్. కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివా స్, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, పెసరి తిరుపతిరెడ్డి చేకూరి మల్లేష్, మరాఠీ అంజయ్య, జనుకుల దశరథ, ఎడ్ల రామ్, అన్నపు సత్యనారాయణ, నిలిగొండ మ చ్చ గిరి, బత్తుల యాదగిరి, గొడుగు చంద్రమౌళి, మా సి రెడ్డి,టంగుటూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి



**ప్రజాపాక్షం / మోత్కూర్:** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ అధ్యక్షతన ఈనెల 6న నాగారంలోని ఆనంద గార్డెన్స్‌లో జరిగే నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్‌ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. సన్నాహక సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మరి అనిల్, దాసరి తిరుమలేష్, బత్తిని తిరుమలేష్ మాజీ సర్పంచ్, మోరిగాల వెంకన్న, నల్ల పోగుల సతీష్, గురజాల నాగేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిక

**ప్రజాపక్షం / ఆలేరు :** ఆలేరు నియోజకవర్గంలోని ఇక్కుర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వంద మంది కాంగ్రెస్ పార్టీలో గురువారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉమాశంకర్, ఉపేందర్, స్వప్న, ఉమ బాగ్యా, నగబుశం, చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు మల్కాయా, పార్శారములు, కిషోర్, అబ్బాసాయిలు, బాను పాండు, సంతు, రవి, భారత్, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గొలనుకొండలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన



**ప్రజాపక్షం / ఆలేరు :** ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో శంభు లింగేశ్వర స్వామి ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత అవసరమని అన్నారు. ధ్వజస్తంభం వద్ద యాగశాల వద్ద శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి రామల్లయ్య, బీర్ల యువసేన మండల అధ్యక్షులు లగ్గాని కుమార్, మాజీ ఉపసర్పంచ్ తండ మధు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బందారపు మధు, యువసేన నాయకులు భీమగాని శ్రీనివాస్, అడ్వకేట్ హరిబాబు, సంఘీ రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం / ఆత్మకూర్ (ఎం):** మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ఆరె నరేష్ తండ్రి ఆరె శంకరయ్య, కొండపల్లి సాంబ నానమ్మ కొండపల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. తాజా మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ మృతుల కుటుంబాలకు రూ.5000 ఆర్థిక సహాయం అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి ముత్యాలు, రంగ శ్రీను, చెరుకు శ్రీను, ఎలిమినేటి మురళి, ఆరె వెంకన్న, శ్రీకాంత్, తొండల అనిల్, బూడిద మహేష్, కానుకుంట్ల మహేష్, నారబోయిన రాజు, లోడి మహేష్, వీరసర్పు నరహరి, గట్టు శివ, ఆరె మహేష్, నవీన్, సోలేమెన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ స్టేషన్‌లో టిఫిన్ పే చర్చ



**ప్రజాపక్షం / భువనగిరి:** భారతీయ జనతా పార్టీ ఏర్పడి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 6న ప్రతి పోలింగ్ స్టేషన్లో జెండా ఎగురవేసి తదుపరి టిఫిన్ పే చర్చ కార్యక్రమం నిర్వహించాలని ఇంచార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా తెలిపారు. గురువారం భువనగిరి లోని బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తేదీన పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శీను, జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్, జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉడుత భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, పట్టణ ఉపాధ్యక్షులు ఎంగిలి లక్ష్మణ్, ఎదుగానీ సంతోష్ ,కిషన్ జి, రాజు చారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ నియోకవర్గ కో-ఆర్డినేటర్‌గా పోత్నక్ ప్రమోద్

**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** రానున్న లోక్ సభ ఎన్నికలకు సంబంధించి మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతిష్టాత్మక గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్‌ను పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నియమిస్తూ గురువారం పిసిసి కార్యనిర్వహక అధ్యక్షులు ఎంఎల్‌సి బి.మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పజెప్పిన పార్టీ అధిష్ఠానానికి క్రతజ్ఞతలు తెలియజేసి మాట్లాడుతూ మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపుకు తీవ్రంగా కృషి చేస్తానని పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 16 సీట్లు గ్యారంటీ అని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కనుమరుగై పోతుందని అన్నారు.

# ఖమ్మంకు సాగర్ నీటిని తరలించడం అన్యాయం

రెండు, మూడు రోజుల్లో నీటిని వదలకపోతే రైతులతో పెద్ద ఎత్తున ధర్నా చేస్తాం

నల్లగొండ బిజెపి ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



**ప్రజాపక్షం/ మునగాల:** సూర్యాపేట జిల్లాలో రైతులు, ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ ప్రహర మధ్య ఖమ్మం జిల్లాకు సాగర్ నీటిని తరలించడం అన్యాయమని నల్లగొండ బిజేపి ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాగర్ హెడ్ రెగ్యూలేటర్ వద్ద సాగర్ నీటిని పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. రెండు, మూడు రోజుల్లో సూర్యాపేట జిల్లాకు నీటిని విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు సాగర్ హెడ్ రెగ్యూలేటర్ వద్దకు చేరుకుని గేట్లను పగలగొడతామని హెచ్చరించారు. ఇప్పటికే చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోయాయని, పశువులు మేతకు వెళ్లినప్పుడు నీరు లేకపోతే అవి చనిపోయే ప్రమాదం ఉందన్నారు. గత పదిహేను రోజుల క్రితం నీటిని విడుదల చేసినట్లయితే పంట పొలాలు బాగుండేవని, ఇప్పుడు వేల ఎకరాలు ఎండిపోయాయని అన్నారు. ఎండిపోయిన వరిపొలాలకు పంట నష్ట పరిహారం కింద ఎకారకు 25వేలు చెల్లించాలన్నారు. వరి ధాన్యంకు మద్దతు ధర ఇవ్వాలని, వరికి బోనస్ 500 రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు బోనస్ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికి రైతులకు రుణమాఫి ఇవ్వడంలేదన్నారు. కౌలు రైతులకు 15వేలు, ఆటోలకు 12వేలు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గం, ఆయన సతీమణి పద్మావతిరెడ్డి నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి అవసరాల కోసం సాగర్ నీటిని వదలకుండా ఖమ్మంకు తరలించడం ఏమిటన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు బొబ్బా భాగ్యరెడ్డి, నూనె సులోచన, డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్, కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, కృష్ణప్రసాద్, దేశినేని రాజశేఖర్ నాయుడు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తరుణ్‌రెడ్డి



**ప్రజాపక్షం / బీబీనగర్ :** మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు అంబటి తరుణ్ రెడ్డిని బిజెపి తెలంగాణ భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గురువారం బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తరుణ్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేస్తానని అదేవిధంగా నా నియామకానికి కృషి చేసిన మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు బీజేవైఎం జాతీయ కోశాధికారి పీఎం సాయి ప్రసాద్‌కు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌కు తెలంగాణ బిజెపి ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రాథమిక పాఠశాలకు ఎల్ఇడి టివి బహూకరణ



**ప్రజాపక్షం / నేరేడుచర్ల:** మండలంలోని దిర్శించర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గుంటి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమార్తెలు జి.రమాదేవి,కవితలు రూ.12వేలు విలువగల ఎల్ఈడి టీవీని గురువారం ఎంఈవో పి.చత్రునాయక్, హెచ్ఎం కట్టామాధవికి అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈవో,హెచ్ఎం టీవీ బహుకరించిన దాతలను అభినందించారు.కార్యక్రమంలో హెచ్ఎంలు పుట్లూరు సత్యనారాయణ, బట్టు మధు, పిఆర్‌టియూ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి ,స్వామతి, నాగశంకర్, రవి, మాజీ ఎస్ఎంపి చైర్మన్ కుంటిగొర్ల సైదులు, అంగన్‌వాడి టీచర్ వెంకటరమణ పాల్గొన్నారు.

## నల్లగొండలో బిజెపి అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం / నల్లగొండ టౌన్ :** నల్లగొండ పార్లమెంట్ పరిధిలో బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని బిజెపి యువ మోర్చ జిల్లా సెక్రటరీ గుండ్లపల్లి శాంతి స్వరూప్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కొరకు తీసుకునే చారిత్రాత్మకమైన నిర్ణయాలకు యువత ముగ్దులై దేశ అభివృద్ధి లో మేము సైతం దేశ ప్రధానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారన్నారు. యువతే దేశానికి వెన్నెముక, బావి భవిష్యత్ అనే రీతిలో ప్రధాని మోడీ కూడా యువత సంక్షేమం కోసం అనేక నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. తనకు జిల్లా యువ మోర్చ జిల్లా సెక్రెటరీగా అవకాశం కల్పించినందుకు జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి , యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా సెక్రటరి నందిపాటి శ్రీకాంత్ , ఐటీ సెల్ కన్వీనర్ చేరుకుపల్లి సాయి కుమార్, అసెంబ్లీ కన్వీనర్ లోహిత్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు చిట్యాల గోపిరెడ్డి పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం / సూర్యాపేట:** సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన నూకల సుదర్శన్ రెడ్డి, పట్టణ ఎస్ఐగా పదవి వీరమణ పొందిన అల్లూబెల్లి జగన్మోహన్ రెడ్డిని బుధవారం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సంఘం భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహితలు మాట్లాడుతూ రెడ్డి కుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోదల రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలుమూల సునీల్ రెడ్డి, నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్ రెడ్డి, దండా వెంకట్ రెడ్డి, కట్కూరి చంద్రారెడ్డి, నూకల రవీందర్ రెడ్డి, యాస లక్ష్మారెడ్డి, బోళ్ళ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు, కుంటలను నీటితో నింపాలి: జూలకంటి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని ఎడమ కాల్వకు విడుదల చేస్తున్నారని ఆ నీటితో నల్లగొండ జిల్లాలోని చెరువులను, కుంటలను నింపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భూగర్భజలాలు అడుగంటిపోయాయని, సాగు, తాగునీటి కష్టాలను ప్రజలు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రజల కష్టాలను తెలుసుకోని తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చెరువులను,కుంటలను నీటితో నింపాలన్నారు. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టు నుంచి తాగునీటి అవసరాల కోసం ఎడమకాల్వకు నీటిని విడుదల చేస్తున్నారని ఆ నీటి ద్వారా ఉమ్మడి నల్లగొండ జిలాలలో చెరువులు, కుంటలను నింపాల్నారు. సాగునీరు లేక ఎండిపోయిన పంట పొలాలను ప్రభుత్వం అధికారులు పరిశీలించి ఎకరానికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, బావండ్ల పాండు, వినోద్‌నాయక్, తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, గోవింద్‌రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, పిల్లుట్ల సైదులు పాల్గొన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న ఎంపిపి

**ప్రజాపక్షం / కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన వీరమళ్ల ఎల్లయ్య జయమ్మల కుమార్తె రేఖ మోహన్‌గౌడ్‌ల వివాహ వేడుకలకు, చింతకుంట్ల గ్రామ పంచాయతికి చెందిన మేడిపల్లి కృష్ణయ్య సరస్వతిల కుమారులు వరుణ్, యశ్వంత్‌ల నూతన పట్టువస్త్రాలంకరణ వేడుకలలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు పాల్గొని నూతన వధువరులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, బూడిద మల్లేష్‌యాదవ్, జితేందర్, సురేందర్‌రెడ్డి, నవకాంత్, రమేష్‌నాయక్, జాని, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం / నందికొండ:** బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లోని మాజీ మంత్రి జానారెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం శాలువాతో సన్మానం చేసి తుమ్మలపల్లి శేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో మాజీ కాంగ్రెస్ ఎంపీపీ శంకర్ నాయక్,మూడో అవార్డు కౌన్సిలర్ ప్రత్యేక సలహాదారుడు మోహన్ నాయక్,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుంటి కోటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు చిన్ని, జంగయ్య ,సాగర్ బాబు, ,సోషల్ మీడియా కన్వీనర్ మద్దాల భాను రంగారెడ్డి, దత్తు,షన్ను,సూర్యచంద్ర, పాల్గొన్నారు.

## మరియా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్



విద్యార్థులను అభినందించిన ఎంఇఒ గురువారావు



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలోని మరియా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం ఘనంగా ఎగ్జిబిషన్ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మండల విద్యాధికారి గురువారావు,చండూరు డాన్‌బోస్కో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరీ హజరై మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు సామాన్య శాస్త్రం ,భౌతిక శాస్త్రం , రసాయన శాస్త్రం, సాంఘీక శాస్త్రం తో పాటు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకొని వెలుతున్న మరియా నికేతన్ విద్యాసంస్థ విద్యార్థ యొక్క ప్రతిభను చాటడంలో ఘనత సాధించారని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ముఖ్యంగా నూతన పద్ధతులు చంద్రయాన్,డిఎన్ఎ ఎకోనాలడ్జిని,పురాతన శిధిలా వస్తువులను , పర్యావరణములు ,ఘనులు వంటి సాంకేతికను ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తన ప్రతిభను వెలికితీశారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ నరేష్, స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కమారి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటర్ల తుదిజాబిత విడుదల

**ప్రజాపక్షం / సూర్యాపేట కలెక్టరేట్:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నేపద్యంలో పట్టభద్రుల ఓటర్ల తుది జాబితను విడుదల చేసినట్లు గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలో జిల్లాలోని రెవెన్యూ డివిజన్‌ల వారిగా సూర్యాపేటలో 26059 మంది ఓటర్లు, హుజూర్ నగర్ లో13111 మంది, కోదాడలో 12120 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నట్లు ఉన్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 31, కోదాడలో 22, హుజూర్ నగర్ లో 18 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నేడు పోచంపల్లిని సందర్శించనున్న కేంద్ర ప్రభుత్వ అడిషనల్ సెక్రటరీ ఫైనాన్స్ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ బృందం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** నేడు అడిషనల్ సెక్రెటరీ, ఫైనాన్స్ అడ్వైజర్ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్ టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఐఎఎస్ అర్షిత్ గోపాల్, వీవర్ సర్వీస్ సెంటర్ అధికారి అరుణ్ కుమార్ లు పోచంపల్లి చేనేత టై & డై సిల్క్ చీరెల ఉత్పత్తిదారుల సహకార సంఘం, చేనేత కళాకారుల,వ్యాపారుల స్థితిగతులు, చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు పోచంపల్లిని సందర్శించనున్నారని టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్ ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.